నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు టి సురేందర్‌రావు, ప్రధాన కార్యదర్శులుగా తిరుమలాచారి, ఎండి మెహరాజ్, కోశాధికారిగా షఫీఉల్లాలను ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గాన్ని జూన్ రెండో వారంలో ఎన్నుకోనున్నట్లు అధ్యక్షులు టి సురేందర్‌రావు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ప్రెస్‌క్లబ్ సభ్యుల సహకారంతో పోరాటం చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి జర్నలిస్టులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అంగల తిరుపతి, గంధం శ్రీనివాస్, అనంతుల సురేష్, డి మహేష్, వార్ల మహేష్, వి శ్రీనివాస్, ఎండి ఇసాక్, ఎస్ రాజు, ఎస్ వీరేశం, ఈర్ల సతీష్‌కుమార్, జె రాజు, అబ్దుల్ సమీర్ పాల్గొన్నారు.



నిబంధనల మేరకు కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-నస్పూర్

రైతు సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలకు మేరకు రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఐకెపి, ప్రాథమిక సహకార సంఘాల పరిధిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు 8 వేల 834 మంది రైతుల వద్ద నుండి 63వేల166 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసి 55 కోట్ల 71 లక్షల రూపాయల చెల్లించామని తెలిపారు. వరి ధాన్యం విక్రయించడంలో రైతులు అధైర్య పడవద్దని, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని, ధాన్యం తడిచినట్లైతే ఆరబెట్టి తీసుకువస్తే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఇతర వివరాలు, సందేహాల నివృత్తి కొరకు 6303928682 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

పోలింగ్ రోజు పొరపాట్లకు తావివ్వొద్దు

- ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 13న పోలింగ్ రోజు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సిబ్బందిని రిటర్నింగ్ అధికారి రాజర్షి షా ఆదేశించారు. పోలింగ్ రోజు ఎన్నికల విధులను నిర్వహించే సిబ్బందితో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నలభై ఎనిమిది గంటల సైలెన్స్ పీరియడ్‌లో నార్నూర్, గాదిగూడలో నేటి సాయంత్రం నాలుగు గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ మొదలవుతుందని, మిగతా జిల్లాలో సాయంత్రం 6గంటలకు సైలెన్స్ పీరియడ్ మొదలవుతుందని అన్నారు. సోమవారం పోలింగ్ పూర్తయ్యేంత వరకు ఈ సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉంటుందన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో ఎటువంటి క్యాంపెయిన్ జరగడానికి వీలు లేదన్నారు. పార్టీ మీటింగ్ గాని, ర్యాలీ కానీ, పార్టీ ప్రచారం గానీ ఏమీ జరగడానికి వీలు లేదని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ పార్లమెంటు నియోజకవర్గం ఓటర్ కానట్లయితే ఏఆర్వోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రెటరీలు, సెక్టార్ ఆఫీసర్లు అటువంటి వారిని గుర్తించాలని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ కమిషనర్లు పోలింగ్ స్టేషన్ ముందు 100 మీటర్లు సున్నం వేయించాలన్నారు. మీడియా వారికి అథారిటీ లెటర్ ఇవ్వడం జరిగిందని, పోలీస్ శాఖ సిబ్బంది ఈ అథారిటీ లెటర్ చూసి అనుమతిస్తారని తెలిపారు. పోలింగ్ రోజు పార్టీ అభ్యర్థులకు, ఏజెంట్లకు ఒక్కో వెహికల్ అనుమతి ఉందని, అదీ 144 సెక్షన్ పరిమితులకు లోబడి ఉపయోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు ఫర్నిచర్, తాగునీరు, కరెంటు, టాయిలెట్స్, షామియానా, కూలర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల విధులలో ఉన్న పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు. 48 గంటలు, 24 గంటలు చాలా కీలకమైనవని అన్నారు. ఎలాంటి రాజకీయ ప్రచారం, పాదయాత్రలు జరగకుండా చూడాలని, ప్రచార సామాగ్రి సీజ్ చేయాలని, మద్యం దుకాణాలు మూసివేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు కచ్చితంగా అమలు చేయాలన్నారు.

కేటీఆర్‌పై దాడి బీజేపీ, కాంగ్రెస్ కుట్రనే : అనిల్ జాదవ్



నవతెలంగాణ-తలమడుగు

భైంసాలో కేటీఆర్‌పై జరిగిన దాడిలో బీజేపీ, కాంగ్రెస్ కుట్ర ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని కజ్జర్ల గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి తమ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు అడిగే హక్కు ఉందని, ప్రచారానికి వచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌పై దాడి చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ చేష్టలను గమనిస్తున్నారని, కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా అని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్ వెంట ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, ప్రకాష్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రమోద్, చందు, రంజిత్‌రెడ్డి, రమకాంత్, జైభారత్‌రెడ్డి, అబ్దుల్లా, శారద ప్రమోద్, ప్రవీణ్, పోచన్న పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ కార్యక్రమంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ నిర్వహణలో పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆర్‌డీఓ లోకేశ్వర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలో 320 పోలింగ్ కేంద్రాలకుగాను 40 రూట్లుగా విభజించి 40 మంది సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 356 పోలింగ్ కేంద్రాలకు 51 రూట్లు విభజించి 51 మంది సెక్టర్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. హోమ్ ఓటింగ్ ద్వారా 85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకున్నారని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు తనిఖీలు ముమ్మరంగా చేపట్టేందుకు ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్ బృందాల ద్వారా పర్యవేక్షిస్తూ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు.

నేడు ఓటరు చైతన్యంపై 5కె రన్

నవతెలంగాణ-నస్పూర్

జిల్లా కేంద్రంలో ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు పార్లమెంట్ సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా ఓటరు చైతన్యంపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశానుసారం 11న ఉదయం 5గంటలకు 5కె రన్ నిర్వహిస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని యువతీ, యువకులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళలు, ప్రజలకు, ఉద్యోగులు, అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కొలాం ఇండ్ల నిర్మాణంలో అవినీతి

- నాసిరకంగా నిర్మాణాలు
- ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణ కరువు
- ప్రభుత్వ ఉపాధ్యాయుడే గుత్తేదారు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఐటీడీఏ పరిధిలో అత్యంత వెనుకబడిన ఆదిమ గిరిజన కొలాం(పిబిటిజి) తెగ కోసం మంజూరైన ఇండ్ల నిర్మాణంలో అవినీతి పరాకాష్టకు చేరింది. ప్రత్యేకంగా ఆదిమ కొలాం తెగకు మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.6.20కోట్ల నిధులతో పక్కా గృహాల నిర్మాణం జరుగుతోంది. ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ బాధ్యతను ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖకు అప్పగించారు. ఏజెన్సీలోని ఐదు మండలాలకు ఇండ్లు మంజూరయ్యాయి. గాదిగూడకు 27, ఇంద్రవెల్లిలో 57, నార్నూర్‌లో 23, సిరికొండలో 14, ఉట్నూర్‌లోని ముప్పై ఆవాస ప్రాంతాల్లో 127 ఇండ్ల నిర్మాణం కొనసాగుతోంది. ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు రూ.238.9లక్షల బిల్లులు సైతం చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే ఈ ఇండ్ల నిర్మాణంలో లబ్దిదారులు సొంతంగా కాకుండా గుత్తేదారులు నిర్మిస్తున్నారు. వీరికి ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారుల అండదండలు ఉండడంతో ఇండ్ల నిర్మాణాలు



నాసిరకంగా చేపడుతున్నారని లబ్దిదారులు టేకం భీంరావ్, ఆత్రం రాంబాయి తదితరులు పేర్కొంటున్నారు. ఇంద్రవెల్లి మండలం లీంగూడలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మధ్యవర్తిని పెట్టుకొని అంతా తానై ఇండ్ల నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఒక్కో ఇంటిని రూ.2.50లక్షలతో నిర్మిస్తున్నారు. ఇంటి ముందు రేకులతో కూడిన షెడ్డు వేయాల్సి ఉంది. అయితే గుత్తేదార్లు ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మక్కై మూడు వైపుల గోడ మరో వైపు పాత ఇంటి గోడను ఆనుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టారు. ఇంటి ముందు వరండా సైతం నిర్మించలేదు. ఈ నిర్మాణాలన్ని నాసిరకం ఇటుకలతో చేపట్టారు. అయినా సంబంధిత శాఖల అధికారులు చకచకా యాభై శాతం బిల్లులను చేసేశారు. మండలంలోని లీంగూడలో నిర్మించిన నాలుగు ఇండ్లు నాసిరకంగా నిర్మించారని లబ్దిదారులు టేకం భీంరావ్, టేకం సీతారాం, ఆత్రం రాంబాయి, టేకం ముకుంద్‌రావ్ వాపోతున్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ ఉన్నతాధికారులు ఇండ్ల నిర్మాణంపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

నాసిరకం ఇండ్లు నిర్మించారు :
టేకం భీంరావ్, లీంగూడ



గుత్తేదారు నాసిరకం ఇటుకలతో ఇండ్లు నిర్మించాడు. సగం బిల్లు లేపినట్లు మాకు తెలియదు. కొందరి ఇండ్లు పాత ఇంటికి ఆనుకొని మూడు గోడలతో నిర్మించారు. ఇంటి ముందు షెడ్డు ఇంకా నిర్మించలేదు. ఐటీడీఏ పీఓ మేడం మాకు న్యాయం చేయాలి.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా పనిచేయాలి

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పనిచేయాలని పంచాయతీరాజ్ గృహనిర్మాణ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోకి ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణతో కలిసి పాల్గొన్నారు. భుక్తాపూర్, ఖుర్షీద్‌నగర్, సుందరయ్యనగర్, అంబేద్కర్‌నగర్, ధన్గర్‌గల్లీ, శాంతినగర్, కేఆర్కే కాలనీ ఆదిలాబాద్ రూరల్ మండలం భీంసరి గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఖాతాల్లో 15లక్షలు జమ, రెండుకోట్ల ఉద్యోగాల భర్తీ లాంటి అబద్ధపు హామీలతో అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం గడిచిన పదేళ్లుగా ప్రజలకు ఏమీ చేయకపోగా మళ్లీ అధికారమిస్తే రిజర్వేషన్లు తొలగిస్తామంటూ చెబుతున్నారని విమర్శించారు. రాజ్యాంగం పట్ల వారికున్న గౌరవమెలాంటిదో తెలియజేస్తుందన్నారు. ఇలాంటి పార్టీని గెలిపిస్తే మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, అందుకే ఈ ఎన్నికల్లో అందరూ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం అన్ని వస్తువులపై పన్నులు వేసి పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. నోరువిప్పితే రాముడి గురించి మాట్లాడుతారని తమకు దేవుడిపై నమ్మకం ఉందని కాని దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలన్నారు. కానీ దేవుడి పేరు చెప్పుకుని చేసే రాజకీయాలు తగవన్నారు. పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 75 ఏళ్లుగా ఏ రాజకీయ పార్టీకూడా ఆదిలాబాద్‌లో మహిళకు పోటీ చేసే అవకాశం కల్పించలేదని కాంగ్రెస్ పార్టీ కల్పించిందని తెలిపారు. ప్రజా సేవ చేయాలన్న సంకల్పంతో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి మీ ముందుకు వచ్చానని ఆత్రం సుగుణ పేర్కొన్నారు. ఒక్క అవకాశమివ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తనకు ప్రజా సమస్యలపై మంచి అవగాహన ఉందని తనను గెలిపించి పార్లమెంట్‌కు పంపితే ఇక్కడి సమస్యలపై తన గళం వినిపించి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆత్రం సుగుణక్కను గెలిపించాలి : లంక రాఘవులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంక రాఘవులు అన్నారు. మండలంలోని చిన్నసల్పలగూడ, పెద్ద సల్పలగూడ, పిప్పల్‌ధరి గ్రామాలలో శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని ఓడించి, సీపీఐ(ఎం) బలపరుస్తున్న ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క చేతు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ఇప్పటి వరకు ఏ ఒక్క జాబ్ కూడా ఇవ్వలేకపోయారని పేర్కొన్నారు. ప్రజలకు బ్యాంకు ఖాతాలో 15 లక్షలు వేస్తానని చెప్పిన మోడీ ఏ ఒక్కరి బ్యాంక్ ఖాతాలో 15 రూపాయలు కూడా వేయలేదని తెలిపారు. బిజెపి ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడదారపు ఆశన్న, ఎస్. స్వామి పాల్గొన్నారు.



మతోన్మాదులను ఓడించండి

బిజెపి మతోన్మాదులను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బండి దత్తాత్రి, లంక రాఘవులు అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్‌లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపుకు గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ మళ్లీ గెలిస్తే ప్రజాస్వామ్య హక్కులు లేకుండా పోతాయని తెలిపారు. రాజ్యాంగం మార్చుతామని చెబుతున్న బిజెపిని ఓడించడం లౌకికవాదుల బాధ్యత అని అన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సచిన్, మంజుల, స్వామి, ఆశన్న, జమున, శకుంతల, అరిఫా, పోసాని, రేణుక, ప్రభు, ఛాయబాయి, పంచపూల, పోచ్చక్క పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : కాంగ్రెస్ నాయకుడు బోరంచు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వాఘాపూర్‌లో ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కకు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఇచ్చిన హామీలను అమలు పరుస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. త్వరలో రైతులకు రుణమాఫీ చేసి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, శేఖర్‌రెడ్డి, కేశవ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, గోస్కూరి రాజేందర్, శంకర్, వెంకటేష్, అనిల్, ప్రశాంత్, హక్కీ, శ్రీకర్ పాల్గొన్నారు.

మాదిగ సంఘం ఆధ్వర్యంలో..

ఆదిలాబాద్ మండలంలోని చాందా(టి)లో శుక్రవారం మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ చేతు గుర్తుకు ఓటు వేసి సుగుణక్కను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను హామీలు చేస్తోందని, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోగాలిపెల్లి నాగన్న, డైరెక్టర్ అల్లకొండ గంగాధర్, కోరేటి ప్రభాకర్, కడదరపు గంగన్న దర్శనాల చంటి పాల్గొన్నారు.

కడెం : కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఎంపీగా ఆత్రం సుగుణ గెలుస్తుంద అభ్యర్థి పెద్ద కుమారుడు డా.విప్లవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపూర్, మొర్రిగూడెం గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను గెలిపించి వెనుకబడిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి రమేష్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి రేంకల శ్రీనివాస్ పాల్గొన్నారు.



కడెం :

బీజేపీకి ఓటమి భయం : జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్ : బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని, ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. ప్రస్తుత బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ భైంసా మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వేళ ఎంఐఎంకు ఓటు వేసిన మాట నిజం కాదా.. ఈ విషయాన్ని హిందూ సంఘాలు ఏ విధంగా సమర్థిస్తాయని ప్రశ్నించారు. గురువారం భైంసాలో నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్‌పై జరిగిన దాడిని ఖండించారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి మాట్లాడారు. భైంసా రోడ్ షోలో జరిగిన దాడి పక్క ప్రణాళిక ప్రకారం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన బీజేపీ నాయకులు మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్న ఉద్దేశంతోనే దాడి చేయించారని ఆరోపించారు. రాముడిని, ఆంజనేయ స్వామిని



తామంతా గౌరవిస్తామని స్పష్టం చేసిన ఆయన దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం ఎంతమేరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ ఆదివాసి గిరిజనులకు, జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానిపై చేసే విమర్శలను బీజేపీ ఖండించడం లేకపోవడం పట్ల అంతర్యం ఏంటని అన్నారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ ఎన్నికల వేళ బీజేపీ చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండడంతో కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో ఇలాంటి మత ఘర్షణలకు తెర లేపుతున్నారని తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు అజయ్, రోకళ్ల రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని ప్రోత్సహించే బీజేపీని ఓడించండి



నవతెలంగాణ - సిర్పూర్(టి)

ఇండియా కూటమి కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణను చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ఒకటేనని, పొరపాటున బీఆర్ఎస్‌కు ఓటు వేసిన అది బీజేపీకే వెళ్తుందన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ సాగిస్తున్న ఎన్నికల ప్రచారం బాహాటంగానే మతం ప్రాతిపదికన ఓట్లు అడుగుతుందని, బీజేపీ నిసిగ్గుగా ప్రజల మధ్య వైశామ్యాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఓట్లు సంపాదించడం కోసం కుల, మతాలను రెచ్చగొట్టరాదన్నారు. ఎన్నికల ప్రచారంలోనే కీలకమైన అంశంగా రామాలయం మారిపోయిందని పేర్కొన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిరంజీవి, దివాకర్, తిరుపతి, శ్రీనివాస్, వెంకటి పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : ఆదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెంచికల్‌పేట్, చెడ్వాయి గ్రామాల్లో సీపీఐ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందన్నారు. ఆర్థిక విధానాలను, అవినీతిని లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రజలు ప్రశ్నించాలని, మే 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, శంకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముత్యంపల్లిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ - కాసిపేట

యాదవ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ యువజన నాయకులు పుర్ర కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముత్యంపల్లి గ్రామ పంచాయతీలో ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.400 చెల్లిస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారన్నారు. గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యంపల్లి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేషవేణి ఓదెలు, కో ఆప్షన్ సిరాజ్‌ఖాన్, యూత్ ప్రెసిడెంట్ మారం రాజ్‌కుమార్, బీసీ సెల్ ప్రెసిడెంట్ స్వామి, మాజీ వార్డు సభ్యులు మంద వెంకటేష్, యూత్ ప్రధాన కార్యదర్శి పంబాల అరవింద్, యూత్ ఉపాధ్యక్షులు బోయిని సాయికుమార్, మారం సురేష్, పులవేణి పోశన్న, బాకీ నరేష్, బోయిని శ్రీనివాస్, గంగాధరి శ్రీనివాస్, మోహన్, పుట్ట శేఖర్, కోల అనిల్, షారుక్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన మావల ఎంపీపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



మావల ఎంపీపీ దర్శనాల ఏవన్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు కాళ్ల విట్టల్, సాంగ్వి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు టింగని నరేష్, మెంగవార్ రవి ఇన్‌చార్జి మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం పట్టణంలోని విఠల్ నివాసంలో వారందరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

వేణుగోపాలచారి, గండ్రత్ ఈశ్వర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నిర్మల్



డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తినిపించారు. డీసీసీ అధ్యక్షులు కుచాడి శ్రీహరిరావు వీరిద్దరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు బుల్లోజి నర్సయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ రాజ్‌మహమ్మద్, సత్యపాల్ రెడ్డి, హాది. తాజా మాజీ సర్పంచ్ కొట్టే శేఖర్ పాల్గొన్నారు.

ఆత్రం సుగుణ గెలుపు అభివృద్ధికి మలుపు

- మాజీ మంత్రి అల్లోల పిలుపు
- సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-సారంగాపూర్

ఆత్రం సుగుణ గెలుపు ఉమ్మడి జిల్లా అభివృద్ధికి తోడ్పడుతుందని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కొత్తపెల్లి మాధవ్‌రావు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. ఆదిలాబాద్ చరిత్రలో మొదటిసారి ఆదివాసీ మహిళ పార్లమెంట్‌కు పోటీ చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తూ ప్రజలను ఐక్యం చేస్తుంటే నరేంద్ర మోదీ కుల మతాల పేరిట దేశ ప్రజలను విభజిస్తూ ఓట్లు దండుకుంటున్నరాని విమర్శించారు. పనికి ఆహార పథకం ప్రవేశపెట్టి ప్రాజెక్టులు కట్టి రైతులకు నిరందించిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. బీజేపీ ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి ఉపాధి ఉద్యోగాలను లేకుండా చేసి సంపద మొత్తం బహుళజాతి కంపనీలకు దోచి పెట్టిందని విమర్శించారు. చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో ఆత్రం సుగుణను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీల పోరం జిల్లా అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, మాజీ జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నల్ల వెంకట్రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పతాని రాధా భూమేష్, మాజీ అడెల్లి దేవస్థానం చైర్మన్‌లు ఐటి చందు, ఉట్ల రాజేశ్వర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అమరవేణి నర్సాగౌడ్, ముడుసు సత్యనారాయణ, అనుముల భాస్కర్, పాకాల రాంచందర్, లక్కాకుల నరహరి, ముత్యంరెడ్డి, సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వినోద్, మండల మాజీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మండల నాయకులు ఇస్మాయిల్, పడిగెల రాజేశ్వర్, భూమారెడ్డి, ఈశ్వర్, నక్క రాజన్న, డాక్టర్ సాయన్న, నవనీత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈవీఎంలను కాపాడడమే పోలీసుల ముఖ్య బాధ్యత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఈవీఎంలను సురక్షితంగా ఉంచడమే పోలీసుల ముఖ్య బాధ్యత అని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల విధులను నిర్వహిస్తున్న నూతన శిక్షణ కానిస్టేబుళ్లకు, కేంద్ర బలగాలకు పట్టణంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 87 రూట్లలో చేయవలసిన విధులు, మొబైల్ పార్టీలు, పోలింగ్ సమయం వివిధ అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. సిబ్బందికి ఎటువంటి అనుమానాలు ఉన్న పుస్తకంలో చూసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ బూత్ లోపలికి మొబైల్ ఫోన్లను, మంట కలిగించే వస్తువులకు అనుమతి లేదని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. సిబ్బంది ఎండల నేపథ్యంలో ఓఆర్ఎస్, మంచినీటిని ఎక్కువగా తాగి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్‌లో సిబ్బంది రిసెప్షన్ సెంటర్‌కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర బలగాలైన సిఎపిఎఫ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రిటికల్, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ స్టేషన్ల వద్ద అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలింగ్ పూర్తయిన తర్వాత స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతలో కేంద్ర బలగాలను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఉపాధి కూలీలకు రూ.400



నవతెలంగాణ-నార్నూర్

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఉపాధి హామీలో పనిచేసే కూలీలకు రోజువారీగా నాలుగు వందల రూపాయలను పెంచుతుందని పార్టీ మండల అధ్యక్షుడు లోఖండే దేవ్‌రావ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశంలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను కూలీలకు వివరించారు. 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటేసి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ పరమేశ్వర్, దాదే అలీ, ఫ్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావ్, జాకీరుల్లా ఖాన్, షేక్ హుస్సేన్, మహేందర్, గోవింద్, దేవిదాస్, విలాస్, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన



నవతెలంగాణ-సిరికొండ

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పాలన కొనసాగుతుందని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో మాట్లాడారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అయిదు నెలల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో మంచి ఆదరణ పొందిందని అన్నారు. మహిళ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఆత్రం సుగుణక్కకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గతంలో పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం, 108, 104, ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్, జెడ్పీటీసి చంద్రకళ, మండల అధ్యక్షుడు ఇమామ్, నాయకులు రఘురాం, పాండు, అనిల్‌కుమార్, అమృత్‌రావ్ పాల్గొన్నారు.

ఈదురుగాలులతో భారీ వర్షం



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలో శుక్రవారం సాయంత్ర ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. శ్యామ్‌పూర్, గోదారిగూడ సమీపంలో జాతీయ రహదారిపై చెట్లు పడడంతో గంట సేపు ట్రాఫిక్ జాం అయింది. వాహనదారులు అందరు కలిసి చెట్లను తొలగించారు. అనంతరం వాహనాల రాకపోకలు సాగాయి. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షంతో వాతావరణం చల్లబడింది.

పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం 13న జరగనున్న పోలింగ్ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారన్నారు. ఓటర్లు ఈ సెలవు రోజున తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

క్షవరం చేస్తూ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆ పార్టీ నాయకుడు పిడుగు అభిరాంరెడ్డి క్షవరం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అమలు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు, మిషన్ భగీరథ, రైతులకు ఉచిత విద్యుత్ తదితర పథకాలు అమలు చేసిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. ఇప్పటికీ ముఖ్యమంత్రిగా కేసీఆర్‌నే చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రచారంలో దీపక్, సత్యపాల్, అఖిల్, నవీన్‌రెడ్డి, లింగన్న దొర, తిరుపతిరావు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక ఆత్రం సుగుణను పార్లమెంట్‌కు పంపిద్దాం

నవతెలంగాణ-ఉట్నూర్



కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ 10 ఏళ్ల అధికారంలో ఉండి పేద ప్రజల కోసం ఏం చేశారో చెప్పాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రశ్నించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని అంబారిపేట్ యాదవ సంఘం అధ్యక్షుడు పాక భూమన్న, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొప్పుల నారాయణ, సంఘ సభ్యులు జిల్లి కొమరయ్య, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను వీడి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. బిజెపి, బీఆర్ఎస్ రెండు ఒకటేనని, ఆ పార్టీలను నమ్మి మోసపోవద్దన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక ఈ ప్రాంత అభివద్ధికి పోరాడే ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేంకల రాజన్న, మాజీ ఎంపిటిసి తిరుపతి, మాజీ సర్పంచ్ బొలిశెట్టి సత్తన్న, మాజీ ఉపసర్పంచ్ అయ్యోరి బుచ్చన్న, తాళ్లపెల్లి రమేష్, రేంకల శీను, జక్కుల సతీష్ పాల్గొన్నారు.

శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలో ప్రజలు శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ మొగిలి అన్నారు. శుక్రవారం స్థానిక అంజి చౌరస్తా నుంచి అంగడి బజార్, సట్వాజి గూడ రోడ్డు, ప్రధాన రహదారి గుండా పోలీసుస్టేషన్ వరకు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మార్చ్‌ఫాస్ట్‌లో ఎస్సై దుబ్బాక సునీల్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో మాజీ సర్పంచుల చేరిక



నవతెలంగాణ-తాంసి

మండలంలోని జామిడి, బండల్‌నాగాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులు కుంట కేశవ్‌రెడ్డి, బడల వెంకన్న శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణను అందరం కష్టపడి ఎంపిగా గెలిపించుకోవాలని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంతోష్, శ్రీదర్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

ప్రజలను దోపిడీ చేసిన మోడీ ప్రభుత్వం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువునా దోపిడీ చేసిందని సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జగన్‌సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కులగణన చేపట్టలేదన్నారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు చేశారన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపు చేస్తానని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీలిచ్చిన నరేంద్ర మోడీ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్టోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని ఆత్రం సుగుణను గెలిపించాలని ఓటర్లను కోరారు. సమావేశంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు అజ్మీర వినోద్ కుమార్, సిడాం సాయికుమార్, కొడప సురేష్, మడావి రేణుక, వనిత, రుక్మబాయి, లక్ష్మిబాయి, అంజలి పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

పార్లమెంట్ ఎన్నికల తేదీ సమీపిస్తున్నందున కాంగ్రెస్ శ్రేణులు ప్రచార జోరు పెంచాయి. శుక్రవారం మండలంలోని వడ్యాలతండాలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆదివాసీ మహిళకు అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ, త్యాగాల కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకుందామని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వొద్నలా రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, నరేష్‌రెడ్డి, నారాగౌడ్, పోతారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపిద్దాం

నవతెలంగాణ-నార్నూర్

బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపిద్దామని పార్టీ మండల అధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు యూర్వేత రూపదేవ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం భీంపూర్, కొత్తపెల్లి, గణేష్‌పూర్, గుంజాల, జామడ, పూసిగూడ, సోనాపూర్, బేతల్‌గూడ గ్రామాల్లో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ముందు కేసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేసి ఆత్రం సక్కును గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సయ్యద్ ఖాసీం, మాజీ సర్పంచులు రాథోడ్ విష్ణు, జామడ మాజీ సర్పంచ్ ముక్తా రూపదేవ్, జిల్లా సార్మేడి దుర్గు పటేల్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి శశాంక్ ఉన్నారు.



రుయ్యాడిలో బీఆర్ఎస్ జెండా గద్దె కూల్చివేత

నవతెలంగాణ-తలమడుగు



రుయ్యాడి గ్రామంలో గల బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెను గురువారం రాత్రి అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కూల్చి వేసినట్లు తెలిసింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌కు సమాచారం అందించగా పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. వ్యక్తులు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల దగ్గరి బంధువులు కావడంతో ఫిర్యాదు చేయకుండానే వారితో తిరిగి అదే స్థానంలో పార్టీ జెండా గద్దెను నిర్మింపజేయడంతో వివాదం సద్దుమణిగింది.

సాధ్యంకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలను తిరిగి మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని శాంతినగర్ వార్డులో విస్తృతంగా పర్యటించారు. కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. వంద రోజుల్లోనే పదమూడు హామీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం వాటిని పూర్తిగా విస్మరిస్తోందన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చిన విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. పదేండ్ల బీజేపీ పాలనలోనూ ఆదిలాబాద్ అభివృద్ధిపై పూర్తిగా నిర్లక్ష్య ధోరణి వహించారని పేర్కొన్నారు. సీసీఐ పునరుద్ధరణ, నూతన నవోదయ విద్యాలయాల కేటాయింపు వంటి అంశాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక వినబడాలంటే కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోర ఆశన్న, సంతోష్, ధరవేణి రాము, ఖుర్షిద్, సంతోష్, నర్సాగౌడ్, సతీష్, మున్ని బేగం పాల్గొన్నారు.

యోగేశ్వర కృషి క్షేత్రంలో భూమిపూజ

నవతెలంగాణ-బెజ్జూరు



మండలంలోని ఎలుకపెల్లి(బి) యోగేశ్వర కృషి క్షేత్రంలో శుక్రవారం రైతులు భూమిపూజ నిర్వహించారు. అక్షయ తృతీయ సందర్భంగా స్వాధ్యాయ పరివారం ఆధ్వర్యంలో రైతులంతా ఎలుకపెల్లి(బి) గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యోగేశ్వర క్షేత్రంలో రైతులు, పూజారులు భూమిపూజ నిర్వహించి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. అక్షయ తృతీయ సందర్భంగా స్వాధ్యాయ పరివార ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడితే మంచి దిగుబడి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బీజేపీ నాయకులపై ఫిర్యాదు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారంటూ శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బీజేపీ నాయకులపై ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా బీజేపీ నాయకులు ఎంపీ అభ్యర్థి నగేష్ ఫొటోతో కూడిన పోల్ చిట్టీలను ఇంటింటికీ పంచుతున్నారంటూ వారు కాగజ్‌నగర్ ఆర్డీఓ సురేష్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు ఎమ్మాజి సంతోష్, రాంబాబు, రామయ్య అతర్ ఉన్నారు.

హజ్ యాత్రికులకు ఘన సన్మానం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

2024 సంవత్సర హజ్ యాత్రకు ఆసిఫాబాద్ పట్టణం నుంచి వెళ్ళనున్న మైనారిటీలను ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉస్మానియా మస్జిద్‌లో పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. హజ్ యాత్ర ఎంతో గొప్పదని, ప్రతి ముస్లిం తప్పనిసరిగా జీవితంలో ఒక్కసారి చేయాల్సి ఉంటుందన్నారు. హజ్ యాత్రకు వెళ్ళనున్న వారిలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, ఎంఐఎం నాయకుడు షేక్ చాంద్, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి ముజఫర్ హుస్సేన్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సొసైటీ అధ్యక్షుడు ఉబేద్ బీన్ యాహియ, సొసైటీ బాధ్యులు అహ్మద్ బిన్ అబ్దుల్లా, సయ్యద్ నిసార్, అబ్దుల్ హాసన్, సాజిద్, ఎండీ అహ్మద్, ముబాశీర్, తాజ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యాలయంలో

ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యాలయంలో హజ్ యాత్రికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మీర్జా సలీం బేగ్, కార్యదర్శి మజీద్ ఇక్బాల్, సంయుక్త కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ అహ్మద్, కోశాధికారి మహమ్మద్ ఫయాజుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ మున్నావరుద్దీన్, మహమ్మద్ ఐజాజ్ అహ్మద్, మౌలానా అబ్దుల్ రహీం, సాజిద్ ఖాన్, అతీక్ ఉర్ రెహ్మాన్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

● సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్



నవతెలంగాణ-కౌటాల

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ నెల 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కన్నెపెల్లి, బోదంపెల్లి గ్రామాల్లో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. మండలంలోని యాపలగూడ గ్రామానికి చెందిన బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారికి రావి శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ ఇంటింటి ప్రచారం నిర్వహించి మండలంలోని వీర్దండి గ్రామంలో ప్రచారం నిర్వహించగా అందులో భాగంగా బీఎస్పీ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

● పుస్తకావిష్కరణలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రజా సమస్యల పరిష్కారంలో పదేళ్ల మోడీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అన్నారు. 'బీజేపీ బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' అనే పుస్తకాన్ని శుక్రవారం సీపీఐ(ఎం) కాగజ్‌నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూశన రాజన్న మాట్లాడుతూ మత ప్రాతిపదికన ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని గద్దె దించడం ద్వారా దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటాలకు సీపీఐ (ఎం) అండగా ఉంటుందని అన్నారు. ఈ ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజం ఆనంద్‌కుమార్, చాపిలె సాయికృష్ణ, వసాకె సాయి, జి సుధాకర్, నితీష్, అంగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



స్వరాష్ట్రంలో గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. మండలంలోని ఈదులవాడ గ్రామ పంచాయతీలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాలు దేశానికి దిశా నిర్దేశం చేసే రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక చతికిలబడిందన్నారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, మాజీ సర్పంచ్‌లు బూసి భీమేష్, బాపూరావు, నాయకులు నంబయ్య, తిరుపతి, శంకర్, శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.

వంద శాతం పోలవ్వడమే లక్ష్యం

● ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
● జిల్లా కేంద్రంలో 5కే రన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

లోక్‌సభ ఎన్నికలలో ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లాలో 100శాతం ఓటింగ్ సాధించడం లక్ష్యమని జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు స్వీప్ ఆక్టివిటీస్‌లో భాగంగా చేపట్టిన 5కే రన్ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారి, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఈ హక్కును సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధికి పాటుపడే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని అన్నారు. ఎన్నికలలో వయస్సు అర్హత, ఓటరు జాబితాలో పేరు గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా కళాజాత ప్రదర్శన, ఇంటింటి ప్రచారం, వివిధ రకాల విస్తృత ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం జరుగుతుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు వారి పరిధిలో సిబ్బందితో కలిసి అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు వేసేలా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, జిల్లా అధికారులు, యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలి



నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని కమాన గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో పాటు బోర్దా, జైత్‌పూర్, ఇందానీ గ్రామాల్లో ఆసిఫాబాద్ జిల్లా నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు లోకేష్ ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ మెనీఫెస్టోలోని అంశాలను వివరించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరుస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుచేస్తూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. త్వరలో రైతులకు రుణమాఫీ చేసి రైతులను ఆదుకుంటామన్నారు. వివిధ సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిన ప్రజా నాయకురాలు ఆత్రం సుగుణను ఆదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్రహ్మయ్య, విజయ్, సంతోష్, ప్రభాకర్, సంగీత, సురేఖ, సుగుణ పాల్గొన్నారు. అదేవిదంగా పాటగూడ, పిప్పర్‌గొంది, చిన్నపుల్లార, చొప్పన్‌గూడ, పెద్దపుల్లార గ్రామాల్లో సీపీఐ(ఎం) ఆసిఫాబాద్ జిల్లా నియోజకవర్గ కన్వీనర్ దుర్గం దినకర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇడియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి సుగునను గెలిపించాలని ప్రచారం చేశారు. కార్మికులకు, వ్యవసాయ కూలీలకు, ప్రజల పక్షాన ఎర్రజెండా నిలుస్తుందన్నారు. మండలంలో భూ పోరాటాలు చేసి దాదాపుగా 1200 ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర సీపీ(ఎం)కు ఉందన్నారు. యూపీఏ-1 ప్రభుత్వంను ఉపాధిహామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం లాంటి ముఖ్యమైన చట్టాలను పోరాడి సాధించామని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జాడి పురుషోత్తం, శ్రీకాంత్, సతీష్, మాలశ్రీ, శ్రావణి పాల్గొన్నారు.

సెక్టార్ అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

● సిర్పూర్ సహాయ ఎన్నికల అధికారి దీపక్ తివారీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

ఎన్నికల రోజు సెక్టర్ అధికారులంతా బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్, సిర్పూర్ నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారి దీపక్ తివారీ సూచించారు. కాగజ్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈసీఐఎల్ ఇంజనీర్‌తో అవగాహన కల్పించారు. ఎలక్షన్ ముందు రోజున, ఎలక్షన్ రోజున సెక్టర్ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్‌స్టేషన్‌లో అదనపు సిబ్బందిని ఇవ్వడం జరుగుతుందని, ఓటింగ్ ముగిసిన తర్వాత వచ్చే ఓటింగ్ యంత్రాలు, పత్రాలు తీసుకోవడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సెక్టార్ అధికారులు అందరూ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మాస్టర్ ట్రైనర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించాలి

● ప్రజాసంఘాల ఐక్యవేదిక



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగంలో రాసి ఉన్న సెక్యులర్ అనే పదాన్ని తొలగించి, ప్రజాస్వామ్యం లేకుండా చేసి ఏకపక్ష నియంతృత్వ పాలనను తీసుకువచ్చేందుకు బీజేపీ ప్రభుత్వం ముందుకు పోతోందని అన్నారు. ఒక వర్గానికి మాత్రమే జీవించే వీలుందని చెపుతూ, మరో వర్గం పట్ల ద్వేష వైఖరి ప్రదర్శిస్తూ హత్యలకు, దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కార్మికులు అనేక త్యాగాల ద్వారా సాధించుకున్న చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు అల్లి రాజయ్య, నాయకులు బావండ్లపల్లి నర్సయ్య, కలికోట రమణయ్య, యు నారాయణ, వెంకటేష్, కడారి శ్రీనివాస్, సోయం చిన్నయ్య, కె పురుషోత్తం, బషీర్, డొంగ్రి సునీల్, ఎం జయదేవ్ పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



దేశంలోని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని ఆ పార్టీ నాయకుడు మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్ అన్నారు. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే వీటిలో ఐదు గ్యారంటీలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. 100 రోజుల పాలనలో సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఆత్రం సుగుణక్కని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, పటేల్ శివయ్య, కిష్టయ్య రామన్న, రవి, విజ్జు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-బెజ్జూరు

లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామి కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని మండలకేంద్రంతో పాటు మండలంలోని సలుగుపెల్లి చౌరస్తాలో శుక్రవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రత్నం పోషన్న మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఫాసిస్టు మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా తయారుచేశారని, కార్మిక, కర్షక హక్కుల కోసం ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల దగ్గర ఉన్న సంపదను దోచి కార్పొరేట్, పెట్టుబడి దారులకు అప్పగిస్తుందన్నారు. దేశాన్ని ప్రజాస్వామ్య, లౌకిక విలువలకు తూట్లు పొడిచి ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను, హక్కుల కార్యకర్తలను, మేథావులను, ప్రముఖ పాత్రికేయులను అరెస్టు చేసిందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల ఐక్య వేధిక రాష్ట్ర కన్వీనర్ సోయం చిన్నయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు లచ్చన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బండారి తిరుపతి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొరే కళ్యాణ్, జగజంపుల తిరుపతి పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

● పట్టా పుస్తకాలున్నా అటవీ అధికారులు వేధిస్తున్నారని ఆరోపణ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం మోసం, ఆరెగూడ గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. మోసం పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 72లోని భూములకు గతంలోనే అధికారులు పట్టాలు జారీ చేశారు. అయినా అటవీ అధికారులు తమను ఆ భూముల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నిత్యం అటవీ అధికారులు వచ్చి అవి అటవీ భూములని, భూముల్లోకి వెళితే కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కిరణ్ రైతుల వద్దకు వచ్చి మాట్లాడారు. ఎన్నికల తర్వాత రెవెన్యూ, అటవీ శాఖాధికారులతో కలిసి జాయింట్ సర్వే చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మోసం, ఆరెగూడ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-వాంకిడి

మండలం నవేగాం గ్రామ పంచాయతి పరిధిలోని టోక్కిగూడ గ్రామానికి చెందిన రాజక్కకు గత సంవత్సరంలో వన్య ప్రాణుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగలి రెండు కళ్లు కోల్పోయిన మహిళ కుటుంబానికి వాంకిడి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎస్సై సాగర్ ఆర్థిక సాయంతోపాటు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులు వారి పంట పొలాలను అడవి పందులు, ఇతర జంతువుల నుంచి రక్షించుకునేందుకు దొంగతనంగా విద్యుత్ తీగలు అమర్చడంతో అమాయక ప్రజలు వాటి బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. విద్యుత్ తీగలను అమర్చితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీలు



నవతెలంగాణ-మందమర్రి

మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో ఎస్ఆర్ఆర్ ఓపెన్ టు ఆల్, అండర్-7, అండర్-17 జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదరంగం ఆట మెదడుకు పదును పెడుతుందని పిల్లల తల్లి తండ్రులు ఇలాంటి అటలకు ప్రోత్సహించాలన్నారు. నేషనల్ స్థాయిలో హాలును ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. రాష్ట్ర స్థాయిలో చదరంగం పోటీలను ఇక్కడ నిర్వహిస్తే తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. చదరంగం క్రీడను ప్రతీ ఒక్కరూ జీవితంలో ఒక భాగంగా ఎంచుకోవాలని సూచించారు. జిల్లా నుండి దాదాపు 100 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ వజీర్ సుల్తాన్, శోభన్ రావ్, ఎస్ కౌసల్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంగల తిరుపతిరెడ్డి, చెస్ అభివృద్ధి చైర్మన్ ఈగ కనకయ్య, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ చైర్మన్ దామెర్ల సిద్దయ్య, చీఫ్ అర్భయిటర్ అంబాలా కల్పనా, పీఈటీ కుమార్, ఆసిఫాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం రవీందర్, శృతి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మంచిర్యాల
శనివారం | మే 11, 2024 | www.navatelangana.com

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ-నస్పూర్



అశోక్, స్పందనల కూతురు ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు ఆర్కే-5 కాలనీలోని, శ్రీ సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు శుక్రవారం అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షులు కేఎల్ మూర్తి వారికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లసెట్టి చందు, యాదనవేణి మహేష్, మధు, హరితేజ సేవాదళం అధ్యక్షులు గాండ్ల హరిప్రసాద్ పాల్గొన్నారు.

మద్ది రాంచందర్ వర్ధంతి

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని దేవాపూర్ నాయకపుగూడలో ఆదివాసీ నాయక్పోడ్ సేవా సంఘం వ్యవస్థాపకుడు మద్ది రాంచందర్ 24వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయక్పోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, మండల అధ్యక్షుడు బద్ది శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడు భీమిని మహేందర్, సాంస్కృతిక కార్యదర్శి రెడ్డి లక్ష్మణ్, భూర రాజేశ్, మేకల మల్లేశ్ పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని లంబాడితండా(డీ) గ్రామంలో మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు దొంగలించిన కేసును దేవాపూర్ పోలీసులు చేధించారు. గత నెల 28న రాత్రి లంబాడితండా(డీ) గ్రామంలో ఇంటి భయట నిద్రిస్తున్న సత్తవ్వ అనే మహిళ మెడలో నుంచి బంగారం పుస్తెల తాడు దొంగలించగా దొంగను అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ తెలిపారు. శుక్రవారం దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ధర్మారావుపేటకు చెందిన బట్టు చరణ్, బొమ్మెన అశోక్‌లు జల్సాలకు అలువాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంలో తమ పక్క గ్రామంలోని లంబాడితాండ(డీ) గ్రామంలో ఇంటి భయట పడుకున్న మహిళ కంట్లో కారం కొట్టి మెడ నుంచి బంగారు పుస్తెల తాడు ఎత్తుకొని వెళ్లారు. కొండాపూర్ యాప వద్ద పారిపోతుండగా పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు వివరించారు. బట్టు చరణ్ అనే నిందితుడు పట్టుబడగా బొమ్మెన అశోక్ పరారీలో ఉన్నట్లు వివరించారు. తులం నర పుస్తెల తాడు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు, పరారీలో ఉన్న నిందితున్ని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. కేసును చేధించిన సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ అజయ్, కానిస్టేబుళ్ల తిరుపతి, జయచంద్ర, సంపత్, అనీల్ కుమార్, రవిగౌడ్, హోంగార్డ్ ఆఫీసర్ రమేష్‌ను సీపీ అభినందించారు.

బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మొద్దు



నవతెలంగాణ-జన్నారం

కేంద్రంలో బీజేపీని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు చేసింది ఏమీ లేదని, ఆ రెండు పార్టీల నాయకుల మాయ మాటలు నమ్మి వారికి ఓటు వేయవద్దని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం మండలంలోని పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఉపసర్పంచ్ బాలసాని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గత పది సంవత్సరాలలో ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారన్నారు. కేంద్రంతో పోరాటం చేసి ఎన్నో నిధులు తెలంగాణకు తెచ్చి, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు. ఐటీ, వ్యవసాయం సాంకేతిక విద్య, వైద్యం అన్ని రంగాల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలవడంలో కేసీఆర్ పాత్ర ఎంతో ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, వైస్ ఎంపీపీ సూపర్ వినయ్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి సిటీమల భరత్ కుమార్, జిల్లా నాయకులు ఫజల్ ఖాన్, తాళ్లపల్లి రాజేశ్వర్, జంగం రవి, కేప నరసింహులు, మురళి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి



నవతెలంగాణ-జైపూర్

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పు ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పెద్దపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం ఇందారం గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం చేసిన ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వంలో బడుగు బలహీణులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ సాధించడం కోసం చావునోట్లో తలపెట్టిన మాజీ సీఎం కేసీఆర్ సారధ్యంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దపల్లి పార్లమెంట్ నుండి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల ఆకాంక్షను విన్పించాల్సిన అవసరమని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, వ్యవసాయానికి రైతు భరోసా పథకం ద్వార పెట్టుబడి సహాయం, ఆసరా పింఛన్లు, పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, శాదిముభారఖ్ తదితర పథకాలు అమలు చేసిన బీఆర్ఎస్‌ను బలపర్చిన కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందారం గ్రామ పంచాయతి పరిధిలో ఇల్లిల్లు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా శివ్వారం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆవిడపు గణేష్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ప్రచారం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా శివకుమార్

నవతెలంగాణ-జైపూర్



కాంగ్రెస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జిగా ఇందారం గ్రామానికి చెందిన ఆసంపల్లి శివకుమార్ నియమితులయ్యారు. శుక్రవారం చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శివకుమార్‌కు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫయాజుద్దీన్, రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ఆసంపల్లి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ సుంకర శ్రీనివాస్, వేద మల్లేష్, సతీష్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్



వేసవికాలం పూర్తి అయ్యే వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ సరిపడా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టును మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ మధుసూదన్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు సెగ్మెంట్ పరిధిలో వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి అందుతున్న తాగునీటి సరఫరా ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలు తలెత్తినట్లయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం కింద జిల్లాలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. నీటి వనరులు అందుబాటులో లేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) నాయకుల ప్రచారం



నవతెలంగాణ-జన్నారం

బీజేపీ 10 సంవత్సరాల పాలనలో దేశ ప్రజానికాన్ని, కార్మికులను, రైతులను, నిరుద్యోగులను, మోసగించిందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణక్కకు ఓటు వేసి గెలిపించుకోవాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంనర్వహించారు. పదేండ్ల పాలనలో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను వివరిస్తూ కరపత్రాలు పంచినారు. బీజేపీ ఇచ్చిన హామీల ప్రకారం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ అమలు చేయలేదని వివరించారు. స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న డబ్బు తెచ్చి తల రూ.15 లక్షలు ఇస్తానని అబద్ధాలు చెప్పి మోసం చేసిందన్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలన్ని ప్రయివేటు పరం చేసి రిజర్వేషన్ ఎత్తేశాడన్నారు. అన్ని వస్తువుల ధరలు 300 శాతం పెంచి పేదల నోట్లో మన్ను పోసిండన్నారు. జీఎస్టీని తెచ్చి ప్రతి వస్తువు మీద పన్నువేసి పేదల తిండి నుండి శవపేటికల వరకు కూడా జీఎస్టీతో బాదుతున్నరని అన్నారు. బడా బాబులకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ధనవంతుల మనిషి అని నిరూపించుకున్నాడన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల ప్రధాన కార్యదర్శి కనికరపు అశోక్, మండల నాయకులు కొండ గొర్ల లింగన్న, కే బుచ్చయ్య, మగ్గిడి జయ, గుడ్ల రాజన్న, ఎస్కే అబ్దుల్లా, అంబటి లక్ష్మణ్, పోతు రమేష్, ఓదెలు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

- ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించండడి
- సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కలిందర్‌ఖాన్

నవతెలంగాణ-జన్నారం



కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టే బీజేపీ ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కలిందర్‌ఖాన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్నారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేసి మనుస్మృతిని తీసుకొచ్చే ప్రమాదం ఉందన్నారు. బీజేపీ ఎంపీలు, నాయకులు బహిర్గతంగానే 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అనడం, ఇందుకు నిదర్శనం అన్నారు. రాముడు దేవుళ్ళ పేరు చెప్పి ఓట్లు అడుక్కోవడమే తప్ప బీజేపీ భారతదేశానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. మతోన్మాద బీజేపీని ప్రభుత్వాన్ని కూలదోయాలన్నారు. ప్రజాస్వామ్యం రాజ్యాంగం నిలబడాలంటే, ఇండియా కూటమిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దాసరి తిరుపతి, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, నాయకులు మామిడి విజయ్, బియ్యాల రాజేశం, గాజుల రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, ఇషాక్, మోహన్ రెడ్డి, సుధాకర్ నాయక్, లక్ష్మీనారాయణ నందు నాయక్, కంప సుధీర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చిందే కాంగ్రెస్

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



నవతెలంగాణ-తాండూర్

ఉపాధి హామీ చట్టాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టి పేద ప్రజలకు న్యాయం చేకూర్చిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని బుధాకుర్తి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు గ్రామ ప్రజలకు పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు తొంగల మల్లయ్య, మండల అధ్యక్షుడు సింగతి సత్తన్న పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : ముస్లిం మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు షాహిద్‌అలీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జామ మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం మసీదు వద్ద పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు, విద్య, వైద్య రంగాల్లో మైనారిటీల అభివృద్ధి జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్రం, ఫారుక్, ఇసాక్, బాబా, సమీర్, మున్నా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జైపూర్ : మండలంలోని వివిధ గ్రామాకు చెఇదిన పద్మశాలీ కులస్తులు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్న ప్రకటించారు. పద్మశాలి రాష్ట్ర నాయకులు మారుత మారుతి, జిల్లా నాయకులు ఆవిడపు గణేష్, మహిళా అధ్యక్షురాలు ఆవిడపు అనితల ఆధ్వర్యంలో రామారావుపేట్, మిట్టపల్లి, కిష్టాపూర్, వేలాల, పెగడపల్లి, జైపూర్, టేకుమట్ల, ఇందారం గ్రామాలకు చెందిన పద్మశాలీ కులస్తులు, సంఘ సభ్యులు శుక్రవారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల సంఘం నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ ఫయాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు. కుందారం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేయాలని స్థానిక ఎంపీటీసీ రాచర్ల సతీష్, తాజా మాజీ సర్పంచ్ సమ్మయ్యతో పాటు పలువురు నాయకులు ఓటర్లను అభ్యర్థించారు.

చెన్నూర్ నియోజకవర్గంలో 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-జైపూర్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం 4 గంటల నుండి సోమవారం సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వాహణకు సంబంధించి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నందున ఐదుగురి కంటే మించి గుంపులుగా ఎవ్వరు ఉండరాదని హెచ్చరించారు. అదేవిధంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన జెండాలు, గుర్తులు, ఫ్లకార్డులు ధరించొద్దు, ప్రదర్శించొద్దని పేర్కొన్నారు. మైలులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబంధించి పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం తదితర కార్యక్రమాలు చేపట్టరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లఘించడం నేరంగా పరిగణించి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటుకోవడం జరుగుతుందని తెలిపారు.

గల్ఫ్ కార్మిక కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని దేవుని గూడా గ్రామానికి చెందిన కునారపు వెంకటేష్ గల్ఫ్ కార్మికుడు ఇటీవలే ఇరాక్‌లో అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి శుక్రవారం, కామన్‌పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి అధ్యక్షుడు కోడిజుట్టు నరేష్ రూ.8 వేల ఆర్థిక సాయం చేశారు. తోటి గల్ఫ్ కార్మికుల నుంచి చందాలు సేకరించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం రూ.500 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి జునుగురు నాగరాజు, సాట్ల సత్యం, దుర్గం శీను, గంధం చిన్నాన్న, దుర్గం రవి, చాట్ల తిరుపతి, పేరం చంద్రశేఖర్, ఏడెల్లి సత్తన్న, కునారపు భీమరాజు, ఓడిపల్లి అర్జున్, కోడి జుట్టు రాజేష్, తాళ్లపల్లి రమేష్, అల్లి లచ్చన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-జైపూర్

జైపూర్ మండలం బెజ్జాల గ్రామానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి ఆహ్వానించిన సుమన్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా బాల్క సుమన్ హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు ఖాయం



నవతెలంగాణ-దండేపల్లి

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజారిటీతో గెలుస్తారని తమ అభ్యర్థి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ యువ నాయకుడు నడిపెల్లి విజిత్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం తానేమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ మూడు నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం కొరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సమక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసర్థి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని పట్టణంలోని 19వ వార్డులో వ్యాపార సముదాయాల్లో, పలు ఫంక్షన్లలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి, యువ నాయకులు గాజుల చంద్రకిరణ్, నాయకులు రంగరాజు, రహీం, రాజు పాల్గొన్నారు.

అణగారిణ వర్గాలకు దారిచూపిన మహనీయుడు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అణగారిణ వర్గాలకు 12వ దశాబ్దంలోనే దారి చూపిన మహనీయుడు మహాత్మ బసవేశ్వరుడని లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు అశోక్ ముస్తాపూరే అన్నారు. శుక్రవారం మహాత్మ బసవేశ్వర జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వర చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా ఆయన చిత్రపటం వద్ద పూజలు చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అణగారిణ వర్గాల కోసం అనేక సంస్కరణలు చేసిన మహనీయుడు బసవేశ్వరుడన కొనియాడారు. పార్లమెంట్ స్థాపన, మహిళల రిజార్వేషన్ కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుంటు సమాజం, సభ్యులు ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంగమ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి అన్నదానం జగదీశ్వర్, సభ్యులు వెండి భద్రేశ్వర్, శివకుమార్, విజయ్‌కుమార్, సోనకే ఆనంద్, సదాశివ్, గంగాధర్, సందీప్, బండారి దేవన్న పాల్గొన్నారు.

ఓటు హక్కును బాధ్యతగా భావించాలి

నవతెలంగాణ-జైపూర్



అతి పెద్ద ప్రజాస్వామ్య భారత దేశంలో నిర్వహించబడుతున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ అన్నారు. తెలంగాణలో ఈ నెల 13న నిర్వహించన్ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగివున్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని శుక్రవారం విడుదల చేసిన వీడియో ద్వార పిలుపునిచ్చారు. నేను ఓటు వేస్తున్నాను.. మీరు కూడా ఓటు వేయాలని ఈ సంధర్భంగా పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగించుకోవడం గురుతర బాధ్యతగా భావించాలని, ఓటు హక్కు వినియోగించడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమని సింగరేణి వ్యాప్త కార్మికులను ఉద్దేషించి అన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ వస్తే ఉపాధి కూలీలకు రూ.400 చేస్తాం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు రూ.400 చేస్తామని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణ పరిధిలోని బొక్కల గుట్ట గ్రామంలోని ఉపాధి కూలీలను కలిసి మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్టానికి చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ఇసుక దందాలు, భూ కబ్జాలు చేస్తూ రాష్ట్రాన్ని దోచుకున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని రైతు కూలీలకు సంవత్సరం పొడుగున ఉపాధి ఉండదని, ఉపాధి లేని సమయంలో వాళ్ళ ఇబ్బంది పడకుండా ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశ పెట్టమని రోజు కూలి 150 నుంచి 200 వరకు ఉండేదని, ఇప్పటికీ అదే ఇస్తున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబం పెద్ద పెద్ద ఇల్లు కట్టుకున్నారు కాని పేదవాడికి ఒక చిన్న ఇల్లు కటించి ఇవ్వలేకపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి వచ్చాయని, అలాగే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదవాడికి ఉచిత వైద్యం అందిస్తున్నామని గుర్తు చేశారు. పేదవాడిని దోచుకుని దాచుకునే అవసరం తనకి లేదని, ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక పార్టీని ఓడించాలి



నవతెలంగాణ-నస్పూర్

కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీని ఓడించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్‌లోని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని కార్మిక వాడలలో డ్రైనేజీ పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరచాలని, కార్మికుల క్వార్టర్లలోకి నీరు రాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కొత్త గనులకు అనుమతులు ఇవ్వకుండా వేలం పాటలు పెట్టి ప్రయివేట్ వారికి అప్పగిస్తూ సింగరేణి ఉనికి కోల్పోయేలా వ్యవహరిస్తుందన్నారు. 44 చట్టాలను నాలుగు కోడ్లుగా ఏర్పాటుచేసి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని, ఈ నెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, కార్యదర్శి అంబాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంగళ శ్రీనివాస్, కస్తూరి చంద్రశేఖర్, తోడే సుధాకర్, మిడివెల్లి శ్రీనివాస్, పెరుక సదానందం, సాయిల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తల్లి గెలుపు కోసం తనయుడి ప్రచారం



నవతెలంగాణ-జన్నారం

కాంగ్రెస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు కోసం తన పెద్ద కుమారుడు, విప్లవ్ మండలంలోని వారి స్వగ్రామమైన మురిమడుగు గ్రామంలో విస్తృత ప్రచారం చేశారు. శుక్రవారం మురిమడుగు గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. విద్యావంతురాలైన తన తల్లిని గెలిపిస్తే ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ గిరిజన మహిళ అయినా విద్యావంతురాలైన తన తల్లిని గుర్తించి పార్టీ టికెట్ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని, చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆ గ్రామస్తులను కోరారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఎంతో అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఉపాధి హామీ కూలీలకు దినసరి కూలి రూ.400 ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముసాఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, జిల్లా నాయకులు, మిక్కిలినేని రాజశేఖర్, ఇసాక్ గుర్రం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నస్పూర్

2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్‌తో పాటు ఎంసెట్ కోచింగ్ ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో 7 జీపీఏ ఆపైన ఫలితాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థినీ, విద్యార్థులు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 10వ తరగతిలో మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుందని, ఇతర వివరాలకు తెలంగాణఈపాస్.సీజీజీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-లక్సెట్టిపేట

పట్టణంలోని ఉత్కూర్‌కు చెందిన రాజం కుమార్(25) యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. మృతుడు డిగ్రీ పూర్తి చేసి ప్రస్తుతం కాలీగా ఉంటున్నాడు. ఇంట్లో తల్లితండ్రులు ఏదైనా పని చేసుకో లేకుంటే వ్యవసాయ పనులకు రావాలని మందలించడంతో మనస్తాపం చెంది ఈ నెల 8వ తేదిన అర్ధరాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడాడు. కుటుంబసభ్యులు కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం సమయంలో మృతి చెందాడు. మృతుని తండ్రి రాజం నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

దేవాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్లో ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో మంచిర్యాల ఆదిత్య ఆస్పత్రి వారితో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఓరియంట్ కంపెనీ డిస్పెన్సరీలో నిర్వహించిన శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 78 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఓరియంట్ ఆధ్వర్యంలో తమ వంతు సేవలను ప్రజలకు అందించే క్రమంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓరియంట్ కంపెని యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జోషి, హెచ్ఆర్ జీఎం కులకర్ణి, ఓరియంట్ అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్రం సక్కు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ-కడెం



మండలంలోని అంబారిపేట్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పర్యటించి ఆత్రం సక్కు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రచారం చేస్తూ ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అభివృద్ధి ఆత్రం సక్కుతోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల జీవన్‌రెడ్డి, అంబారిపేట్ మాజీ సర్పంచ్ కొప్పుల లక్ష్మీ లచ్చన్న, మండల మాజీ ఎంపీపీ రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

నార్నూర్ : బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపిద్దామని పార్టీ మండల అధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు యూర్వేత రూపదేవ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం భీంపూర్, కొత్తపెల్లి, గణేష్‌పూర్, గుంజాల, జామడ, పూసిగూడ, సోనాపూర్, బేతల్‌గూడ గ్రామాల్లో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ముందు కేసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సయ్యద్ ఖాసీం, మాజీ సర్పంచులు రాథోడ్ విష్ణు, ముక్తా రూపదేవ్, జిల్లా సార్మేడి దుర్గు పటేల్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి శశాంక్ పాల్గొన్నారు.

ఇండియా కూటమి బలపర్చే అభ్యర్థిని గెలిపించాలి



నవతెలంగాణ-తాండూర్

సీపీఐ(ఎం) వామపక్ష పార్టీలు బరపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దాగాం రాజారాం అన్నారు. శుక్రవారం మండలంలోని కాసిపేట గ్రామంలో ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్య వస్తువుల ధరలు పెరుగుదలతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వ రంగసంస్థలను ప్రయివేటు పరం చేసేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. సామాన్యులకు ప్రభుత్వ పథకాల అందేలా కషి చేస్తున్న కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న నాయకులు రుకుమ్ సంతోష్, వేల్పుల శంకర్, మేకర్తి క్రాంతి కుమార్, సిద్ధం వామన్, ముదాం శంకరయ్య, సిద్ధం శంకరయ్య, గుండారపు వినయ్ పాల్గొన్నారు.

GENERAL PUBLIC NOTICE

This is inform to the General Public on behalf of my clientess No.1 Vadrapu Bapanna, S/o. Late Lingareddy, Age: 56 years, Occ: Agriculture, R/o.Akoli(v), Gimma, Mandal; Jainath, Dist. Adilabad and my clientess No.2 namely Vadrarapu Bhudevi W/o. Late Lingareddy, Aged Senior Citizen R/o Akoli(v), Gimma Mandal: Jainath, Dist. Adilabad, both are son and mother in relation. My Clientess No.1 and 2 are joint owners and possessor of dismantled H.No.1-100/1 situated at Akoli(v), Gimma, Mandal: Jainath Dist. Adilabad. My clients are proposed to sell the above said property to some body by entering into agreement of sale or sale deed. In this context any body having any objection or rival claim, they are instructed to approach the undersigned for their remedy within (7) days from the date of this notice. In this regard Vadarapu Ramesh S/o. Late Lingareddy is instructed through this notice to approach my clients or the undersigned for his remedy. Thereafter no claim or no ancestral rights are entertain and treated as null and void.

I hereby caution to the general public including Vadarapu Ramesh S/o.Lingareddy or if any body has rival claim over the above said property, they have instructed to approach my clients or the undersigned within 7 days from the date of this notice, otherwise no claim or no ancestral rights are entertain and treated as null and void.

Sd/-
GVS PRAKASH REDDY
ADVOCATE,ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT:ADILABAD
ARB.No.42 Of 2024

Between:-
M/s.Kapil Chits (Kakatiya) Pvt. Ltd ., Adilabad Branch. ...Disputant
And
Mothiram Madavi & Others ...Opponents

To,
OP-1 Mothiram Madavi, S/o. Kaniram, aged about: 42yrs, Occ: Secondary Grade Teacher, T.W.P.S-Lddiguda, Mdl :Utnoor., R/o.Bhursanpatar, Indravelly, Mdl: Indravelli, Dist : Adilabad, Telangana.
OP-3 Sheshikala Athram, D/o. Bhujang Rao, aged about 43 yrs, Occ: Secondary Grade Teacher, Govt A.H.S.(G),Indravelly., R/o.H. No.3-18, Vill:Harkapur, Mdl: Indravelli, Dist:Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.52 Of 2024

Between:-
M/s. Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Adepu Naresh, & Others ...Opponents

To,
OP-2 Addiga Laxman, S/o. Lasmanna, Age: 33yrs, Occ: Police Constable-670, O/o. 2nd Battalion TS Special Police Vill: & Mdl: Neradigonda, Dist:Adilabad, R/o.H.No:4-84, New Colony, Mdl: Neradigonda, Dist: Adilabad-504323.
OP-3 Swagudaram Chandra Shekar, S/o.Bapu Rao, Age: 33yrs, Occ: Live Stock Assistant, O/o.Veterinary Assistant Surgeon, Primary Veterinary Centre, Vill: & Mdl: Mamada Dist: Nirmal, R/o. H.No:1-61, Vill:Kupti, Mdl: Neradi gonda, Dist: Adilabad-504323.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.45 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Ashok Bojja & Others ...Opponents

To,
OP-2 Shekanna Pendem, S/o Ushanna, aged about 54 yrs, Occ: Office Subordinate, Primary Veterinary Center Yapalguda, R/o.H.NO 1-5-19, Dhangar Gally, Adilabad,Telangana.
OP-3 Bhuchanna Nanandula, S/o Bojanna, aged about 47yrs, Occ: Driver TSRTC. Adilabad Depot, R/o. H.NO 4-100, Borigaon, Echoda, Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Office for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.81 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Sanjay Gedam & Others ....pponents

To,
OP-1 Sanjay Gedam, S/o.Gunva nth Rao, aged about: 40yrs, Occ: Business, R/o.H.No.3-6-21/2, Tatiguda, Adilabad, Dist: Adilabad, Telangana.
OP-2 Ashok Mulchkar, S/o.Akanth Rao, aged about 54 yrs, Occ: Police Constable-728-PS Adila bad.Women, R/o.Plot No.12, Ramnagar, Adilabad ,Dist: Adilabad, Telangana.
OP-3 Bhim Rao Athram, S/o. Ramu, aged about 47 yrs, Occ: Asst. Sub - Inspector Of Police-Ps Adilabad Rural, R/o.H.No.3-9 81, Rajiv Nagar, Vill& Mdl:Gudiha thnoor, Dist:Adilabad, Telangana
OP-5 Chandra Kiran Tammola, S/o.Laxman, aged about 32 yrs, Occ: Business, R/o.H.No.3-2-22 1/10, Hamaliwada, Adilabad, Dist: Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.46 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Praveen Rachawar & Others ...Opponents

To,
OP-1 Praveen Rachawar, S/o. Muralidhar, aged about: 39yrs, Occ: Asst. Sales Manager, Reliance SMSL Ltd, Adilabad, R/o.H.No.2-5-190, Thirpelly,, Adilabad, Dist : Adilabad, Telangana.
OP-3 Sridhar Miryala, S/o. Murali M, aged about 38 yrs, Occ: Police Constable, ARPC-1352, AR Nirmal., R/o.H.No11-47, Vidya nagar, Khanapoor, Dist : Nirmal., Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.72 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Rajanna Meesala & Others ...Opponents

To,
OP-1 Rajanna Meesala, S/o. Linganna Meesala, Aged About: 37yrs, Occ: Business, R/o.H.No. 1-47, Vill : Kuchlapoor, Mdl: Thala madugu, Dist:Adilabad,Telangana.
OP-3 Ravinder Meesala, S/o. Shyam Sunder, Aged About 32 Yrs, Occ: Police Constable, PC-6 71, TSPS, Adilabad, R/O.H.No 2-37, Vill Kuchlapur, Mdl :Thalama dugu, Dist : Adilabad, Telangana.
OP-4 Rajeshwar Sugyam, S/o. Yellaiah, Aged About 50Yrs, Occ: Proprietor :M/S S.Rajeshwar Agency, Seeds & Pesticides, Adilabad., R/O.H.No.1-22, Vill: Kuchlapur, Mdl:Talamadugu, Dist : Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.80 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Dayakar Erla & Others ...Opponents

To,
OP-2 Ravinder Marchetty, S/o. Narsaiah M, aged about 41 yrs, Occ: Office Sub-Ordinate, Z.P.P-Adialabad, R/o.Q.No.09, M.P.P-Quarters, Filter bed Collector Chowrasta, Adilabad, Dist : Adilabad, Telanagana.
OP-3 Praneeth Kumar Avula, S/o. Samuel A, aged about 36yrs, Occ: Proprietor : Angels Fashion, Cinema Road, Adilabad, R/o.H. No.7-7-44/2A, Vidyanagar, Adilabad, Dist : Adilabad, Telangana

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad Branch.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.54 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Nirmal Branch. ...Disputant
And
Rathod Uddalsingh & Others ...Opponents

To,
OP-3 Rajendra Prasad Arepally, S/o.Lingam A, aged about 46 yrs, Occ:Junior Lecturer, T.T.W.R.J.C (Boys), Echoda., R/o.H.No.10-94, Vill & Mdl:Soan, Dist: Nirmal,
OP-5 Venkata Ramakrishna Asuri, S/o.Srinivas A, aged about 46 yrs, Occ:S.G.T M.P.P.S-Umdom, Mdl : Thalamadugu, R/o.H.No.4-4-24/2/307/5/7/Z/10/1, Sanjay Nagar, Adilabad, Dist : Adilabad.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Nirmal

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.75 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya](Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Anil Gumula & Others ...Opponents

To,
OP-1 Anil Gumula, S/o.Narsimlu, aged about: 41yrs, Occ: Proprie tor:M/S Sri Sai Sugar Cane, Beside SBH Branch,Adilbad, R/o.H.No 10-123/3, Adharsh Nagar, Adilabad, Dist : Adilabad ,Telangana.
OP-2 Raghavender Ramelly, S/o. Satyanarayana, aged about 43 yrs, Occ: Police Constable, PC-2 810, PS-Soan, R/o.H.No 3-1-35, Kolipura, Adilabad, Dist:Adila bad,Telanagana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.77 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Venkata Giri Chitturi & Others ...Opponents

To,
OP-1 Venkata Giri Chitturi, S/o. Varaprasad, aged about: 32yrs, Occ: Junior Asst- Dist Police Office-Adilabad, R/o.H.No:3-2-58 9, Kranthi Nagar, Adilabad, Telangana
OP-2 Ramesh Regunta, S/o. Narayana, aged about 30 yrs, Occ: Junior Asst- Dist Police Office- Adilabad, R/o.H.No:3-1-18 3/1/17/1, Kranthi Nagar, Adilabad ,Telangana.
OP-4 Jagadish Gothi, S/o. Gebi Singh, aged about 31 yrs, Occ: Junior Asst- Dist Police Office-Adilabad, R/o.H.No:13-87, Vill: Andulnayak Thanda, Mdl: Indra velly, Dist: Adilabad ,Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.50 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Narsareddy Poondru, & Others ...Opponents

To,
OP-2 Ganga Reddy Rachakapu, S/o.Bhooma Reddy, aged about 32 yrs, Occ: Jr.Asst.Zpp Adilabad. R/o.H.No.2-94, Beerrveli, Dilwar poor, Nirmal, Telangana.
OP-3 Venkat Ramana Reddy Pundru, S/o. Ganga Reddy, aged about 46 yrs, Occ: Business. Laxmi Narsimha Trally Works And Auto Mobiles Nirmal, R/o.H.No.2-82, Bansapely, Dilwarpoor, Nirmal, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.48 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
MOTHIRAM MADAVI, & Others ...Opponents

To,
OP-1 Mothiram Madavi, S/o. M.Kaniram, Aged About: 43yrs, Occ: SGT T.W.P.S, Loddiguda, Utnoor, R/o.H.No.4-6/4, Near Forest Office , Main Road, Indravelly, Adilabad, Telangana.
OP-3 Laxmi Bai Madavi, D/o. Ram Chander, Aged About 41Yrs, Occ: SGT T.W.P.S Mothiram guda-T, R/o.H No.3-87/1, Gangan napet, Utnoor, Adilabad ,Telangana.
OP-4 Vanitha Ade, D/o.A.Seetha ram, Aged About 41 Yrs, Occ: SGT T.W.P.S Kobbaiguda, R/o. H.No.11-119, Wagaithanda, Indravelly, Adilabad,Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.55 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Nirmal Branch. ...Disputant
And
Mothe Ramesh & Others ...Opponents

To,
OP-1Mothe Ramesh, S/o. Ashanna, Age: 36yrs, Occ:Private Employee, R/o.H.No: 4-12, Ambedkar Nagar Colony, Mdl: Mamamada, Dist: Nirmal-504310. Cell No: 9848586772.
OP-5 Sangarthi Anil Kumar, S/o. Narsaiah, Age:30yrs., Occ: Bill Collector, Oro, M.P.D.O Sirpur(T). R/o.H.No:28-28, Ambedkar Nagar Colony, Mdl:Mamada, Dist. Nirmal -504310. Cell No: 8985453525.
OP-6 Kontham Vasanth, S/o. Rajanna, Age:53yrs., Occ : S.G.T O/o.Govt Primary School, Mdl: Gollapet, Dist: Nirmal, R/o.H.No: 1-3-24, Shastri Nagar, Dist:Nirmal -504106. Cell No: 9440588193.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Nirmal Branch

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.47 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya] (Pvt) Ltd., Adilabad Branch. ...Disputant
And
Balaji Gayakwad & Others ...Opponents

To,
OP-1 Balaji Gayakwad, S/o. Maruthi, aged about: 44yrs, Occ: Prop: Vijetha Fertilizers, Indravelly, Adilabad., R/o.H.N.4-1 56/2, Vill : Adoni, Mdl:Pulima dugu, Dist: Adilabad.
OP-3 Mothiram Madavi, S/o. Kaniram, aged about 42 yrs, Occ: Secondary Grade Teacher, T.W.P.S-Loddiguda, Mdl:Utnoor., R/o.H.No 4-6/4, Near Forest Office, Main Road, Indravelly, Dist : Adilabad, Telangana.
OP-3 Namdev Pusham, S/o. Jaithu, aged about 37 yrs, Occ: Secondary Grade Teacher, M.P.U.P.S - Keslaguda.Mdl :Indravelly, R/o.H.No 5-1, Vill : Adaguda, Mdl : Indravelly, Dist : Adilabad, Telangana.
OP-4 Sheshikala Athram, D/o. Bhujanga Rao, aged about 43 yrs , Occ: Secondary Grade Teacher, Govt A.H.S(G),Narsapur-B Mdl : Utnoor., R/o. H.No 3-18, Vill : Harkapur, Mdl : Indravelly, Dist : Adilabad, Telangana.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Adilabad

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, AT: ADILABAD
ARB.No.53 Of 2024

Between:-
M/s.Kapil Chits [Kakatiya](Pvt) Ltd., Nirmal Branch. ...Disputant
And
Rathod Uddalsingh & Others ...Opponents

To,
OP-1 Rathod Uddalsingh, S/o. Ramchandar, Age: 53yrs, Occ: Private Employee, R/o.H.No:11-0 0,Vill: Wagaithanda,Mdl:Indravelly, Dist: Adilabad-504346.
OP-2 Jadhav Vankila, D/o.Ashok, Age: 37yrs, Occ: S.G.T O/o.Z.P. S.S. Mdl: Indervelly, Dist:Adilabad ., R/o.H.No:2-15, Vill: Bheempur, Mdl: Narnoor, Dist: Adilabad-504311.
OP-3 Rathod Ramesh, S/o.Harilal , Age: 49yrs, Occ: Veterinary Assistant Surgeon, O/o.Primary Veterinary Centre,Vill: Udanaynaik Thanda, Mdl: Utnoor, Dist:Adila bad, R/o.H.No:11-160, Vill: Wagai thanda, Mdl: Indravelly Dist: Adilabad-504346.
OP-4 Rathod Subhash, S/o. Kishan Naik, Age: 47yrs, Occ: Veterinary Assistant Surgeon, O/o.Veterinary Assistant Surgeon, Vill: Karanji(T), Mdl: Bheempur, Dist: Adilabad, R/o.H.No:11-159, Vill: Wagaithanda, Indravelly, Dist: Adilabad.-504346.

NOTICE

WHEREAS the disputant Chit Fund Company, has instituted the above said dispute for recovery of money and the same is posted for your appearance in the said Court **on the 25-05-2024 by 10:30 a.m.** If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.

//BY ORDER OF THIS COURT//
Legal Officer for the Disputant, Nirmal Branch